# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 46 | వరంగల్ | మంగళవారం, 28 అక్టోబర్ 2025 | పేజీలు : 04



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# ఈత కల్లు భలే టేస్టు!

- తిరుమలగిరి కల్లుకు మహా క్రేజ్
- ప్రత్యేక రోజుల్లో కల్లు ప్రియుల బారులు

ఈత కల్లు.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. ముఖ్యంగా తెలంగాణ దావత్ లో కల్లుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. మారుమూల ప్రాంతాల్లో ఎవరైనా నలుగురు స్నేహితులు కలిస్తే కల్లుకు పోదాం.. అనే మాట మొదటగా వస్తుంది. ఇక ఈత కల్లు విషయానికొస్తే ఏడాదిలో ఒక్కసారైనా తాగడానికి ప్రజలు ఎంతో ఆరాటపడుతుంటారు. కిలోమీటర్ల మేర ప్రయాణించి ఈత వనాలకు వెళ్లి కల్లు తాగడానికి ఇష్టపడుతుంటారు మరికొందరు.

*- పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి*

2

## శిఖరాల అధిరోహణకు

# పేదరికం అడ్డు!

- జీవిత లక్ష్యసాధనకు లక్షల్లో వ్యయం
- మనసున్న మహారాజులు ఆదుకోవాలని వేడుకోలు
- పట్టుదలతో ఇప్పటికే పలు పర్వతాల అధిరోహణ చేస్తున్న గడ్డం భరత్

లక్ష్యం బలమైంది కాబట్టి.. పర్వతాలు కూడా ఆయన కిందకొస్తున్నాయి. దానికి తోడు సంకల్పం కూడా ఉండడంతో అనుకున్న లక్ష్యం వైపునకు దూసుకెల్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు ఓ యువకుడు. కానీ పేదరికం అడ్డుగా మారింది. స్నేహితులు, బంధువులు, తల్లిదండ్రుల సాయం చేస్తున్న కోసమేరుపు మాత్రమే. లక్ష్యం పెద్దదైనప్పుడు సాయం కూడా పెద్ద మొత్తంలోనే అవసరం వస్తుంది. చారిత్రక పర్వతం మౌంట్ కిలిమంజీరో ఎక్కడానికి లక్షల్లో ఖర్చు అవుతుండడంతో దాతలు సాయం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఆ నిరుపేద యువకుడు ది. ఎంతైనా మన సమాజం గొప్పది, సాయం చేసి చేతులను ఎవరు మరిచిపోరు. మరి ఇంకెందుకు ఆలస్యం..

3





## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో

# నవీన్ విజయం ఖాయం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- బోరబండలో ఇంటింటి ప్రచారం

4



# ఈత కల్లు భలే టేస్టు!

- తిరుమలగిరి కల్లుకు మహా క్రేజ్
- ప్రత్యేక రోజుల్లో కల్లు ప్రియుల బారులు

పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి: ఈత కల్లు.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. ముఖ్యంగా తెలంగాణ దావత్ లో కల్లుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. మారుమూల ప్రాంతాల్లో ఎవరైనా నలుగురు స్నేహితులు కలిస్తే కల్లుకు పోదాం.. అనే మాట మొదటగా వస్తుంది. ఇక ఈత కల్లు విషయానికొస్తే ఏడాదిలో ఒక్కసారైనా తాగడానికి ప్రజలు ఎంతో ఆరాటపడుతుంటారు. కిలోమీటర్ల మేర ప్రయాణించి ఈత వనాలకు వెళ్లి కల్లు తాగడానికి ఇష్టపడుతుంటారు మరికొందరు.

జనగామ జిల్లా పాలకుర్తి మండలం తిరుమలగిరి, వలిమిడి ప్రాంతాలు ఈత కల్లుకు పుట్టింది పేరుగా మరాయి. ముఖ్యంగా తిరుమలగిరి ప్రాంతంలో ఈ స్వచ్ఛమైన కల్లు లభిస్తుందని వినికిడి. దసరా, బతుకమ్మ, దీపావళి సమయాల్లో ఇక్కడి కల్లుకు ఎక్కువగా డిమాండ్ ఉంటుంది. సెలవు రోజులతో పాటు ఆదివారాల్లో వేల సంఖ్యలో కల్లు ప్రియులు, ప్రజలు వచ్చి ఈత కల్లును వారి వారి ఇండ్లకు తీసుకెళ్తుంటారు. పండుగలు భాగస్వామ్యం చేస్తారు. కొందరు ఏకంగా అక్కడే తాగి ఈత కల్లు రుచిని ఆస్వాదిస్తుంటారు. ఉదయం 7 గంటల లోపు తాగే ఈత కల్లు ఒంటికి ఎంతో మంచిది అని పెద్దలు, వైద్యులు కూడా చెబుతుంటారు. మూత్ర సంబంధిత వ్యాధులు, ఇతరత్రా జీర్ణ సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీరా కల్లును తీసుకుంటే ఆరోగ్యంపరంగా ఎంతో మేలు జరుగుతుందని వారి అభిప్రాయం. చిన్న పిల్లలను సైతం తాగిస్తుంటారు. కొందరు వైద్యులు కూడా నేచురల్ నీరా కల్లును తాగాలని సూచిస్తుంటారు కూడా. కాకపోతే కల్తీ కల్లు లాంటివి కాకుండా స్వచ్ఛమైన కల్లు తీసుకోవాలని చెబుతుంటారు.





## కల్లు కార్మికుల సంక్షేమానికి చొరవ తీసుకోవాలి







**కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలి. వారి సంక్షేమం, భవిష్యత్తు ఉపాధికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి. ఆర్థికంగా చేయూతనందించాలి. తరతరాలుగా ఈ వృత్తిని నమ్ముకుంటున్న వారికి ప్రత్యేక ఆసరాను, రాయితీ రుణాలను అందించాల్సిన అవసరం ఉంది. ఈ వృత్తి ఎంతో ప్రమాదకరమైంది, అయినా గాని స్వచ్ఛమైన కల్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ప్రకృతి విపత్తులను సైతం ఎదుర్కొని ఈ వృత్తిని కొనసాగిస్తున్నాం. ఎన్నో ఇబ్బందులను చూస్తున్నాం. అయినా జీవనోపాధి కల్పిస్తున్న ఈ వృత్తిని చేపట్టడం సంతోషంగా ఉంది.**

**- కూటికంటి నాగరాజు, పొన్నం యాకయ్య, గిరగాని మధు, గీత కార్మికులు, తిరుమలగిరి**

# పాలకుర్తి నూతన ఎంపీడీవోగా వేదవతి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి కొత్త ఎంపిడీవోగా సోమవారం వి.వేదవతి బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో నూతనంగా చార్జ్ తీసుకున్న ఆమెకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

## కొత్త ఎంపీడివోకు సన్మానం

పాలకుర్తి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన వర్కల వేదవతిని సిబ్బంది శాలువాతో సత్కరించారు. కార్యక్రమాల్లో నాసం సందీప్, సముద్రాల రవీందర్, కమ్మగాని ఉమా మహేష్ కుమార్ గౌడ్, ఏనుగుతుల అశోక్, గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# భుజేందర్‌కు మాతృశ్రీ సేవ పురస్కారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :**

తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం గ్రంథాలయంలో జానపద, జాతీయ తెలుగు కవి సమ్మేళనం నిర్వహించారు. తెలుగు మాతృశ్రీ సేవా పురస్కారంను జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన సామాజిక కవి, మాన్యపు భుజేందర్ కు నిర్వాహకులు అందించారు. తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను వక్తలు కొనియాడారు. ముఖ్య అతిథులుగా సంస్థ నిర్వాహకులు డాక్టర్ యు వి రత్నం, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ధనాశి ఉషారాణి, జాతీయ అధ్యక్షురాలు, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి తాంబూరి దయాకర్ రెడ్డి, చైర్మన్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వీ.డి. ఎస్ ప్రసాద్ , కాంగ్రెస్ జిల్లా నాయకురాలు కొర్లపాటి అన్నపూర్ణ, అక్షిత మీడియా సీఈవో నాతరి రంజిత్, మనమే సాక్ష్యం సీఈఓ కనకపుడి నాగార్జున, లెనిన్ శ్రీనివాస్, చేబ్రోలు రామకోటేశ్వరరావు, నక్క కుమారస్వామి పాల్గొన్నారు.



## వాతావరణ శాఖ హెచ్చరిక

పాలకుర్తి వాణి, జనగామ: వాతావరణశాఖ తాజా హెచ్చరికల నేపథ్యంలో రాబోయే మూడు, నాలుగు రోజులలో "మోన్థా" తుఫాను ప్రభావం వలన రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వర్షాలు, ఈదురుగాలులు, కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జనగాం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా రైతు సోదరులకు ముఖ్య సూచనలు జారీ చేశారు. ప్రస్తుతం జిల్లాలో వరి, మక్కజొన్న మరియు పత్తి పంటల కోత పనులు జరుగుతున్న నేపథ్యంలో తుఫాను ప్రభావం వల్ల పంటలు తడవడం, లేదా రవాణా సమయంలో నష్టాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. రైతులు ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకుని, వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పంట కోత మరియు రవాణా కార్యకలాపాలను తాత్కాలికంగా 34 రోజుల పాటు వాయిదా వేసుకోవాలని సూచించారు.



# శిఖరాల అధిరోహణకు పేదరికం అడ్డు!



- జీవిత లక్ష్యసాధనకు లక్షల్లో వ్యయం
- మనసున్న మహారాజులు ఆదుకోవాలని వేడుకోలు
- పట్టుదలతో ఇప్పటికే పలు పర్వతాల అధిరోహణ చేస్తున్న గడ్డం భరత్

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:**

కృషి పట్టుదలతో జీవిత లక్ష్యం వైపు దూసుకెళ్తున్నారు ఓ యువకుడు. పుట్టింటి పేదింట్లో అయినా.. ఉన్నత లక్ష్యాలతో మార్గం వైపుకు సరైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు వరంగల్ జిల్లాకు చెందిన ఓ యువకుడు. జఫర్గడ్ మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన గడ్డం భరత్ ది నిరుపేద కుటుంబం. పేదరికం కూడా కావడంతో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యను కొనసాగించారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో 10వ తరగతి వరకు చదివిన ఆయన.. 17 ఏళ్ల వయసులోనే కొలువు సాధించారు. ప్రస్తుతం ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నారు. పర్వత శిఖరాలను అధిరోహించి సరికొత్త రికార్డులు నెలకొల్పాలనే జీవిత లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా నిర్విరామంగా కృషి చేస్తున్నారు. బలమైన లక్ష్యంతో 2022లోనే పర్వతరోహణలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్ లో ప్రాథమిక శిక్షణ తీసుకున్నారు. అంతేకాక ప్రతిష్టాత్మక హిమాలయన్ అకాడమీలో అర్హత సాధించి ప్రత్యేక గ్రేడ్ సాధించారు. శిక్షణలో మొదటి ర్యాంకు వశం చేసుకున్నారు. అనంతరం నేపాల్ సరిహద్దు ప్రాంతంలోని కబ్రు డోకు పర్వతాన్ని అధిరోహించారు. ఈ పర్వత శిఖరం ఎత్తు 6600 మీటర్లు, 19800 ఫీట్ల పర్వతాన్ని సంకల్పంతో ఏక్కేశారు.

**ఆర్థిక సాయం కోసం ఎదురుచూపు..**

2026 జనవరిలో మరో చారిత్రక శిఖరం ఎక్కడానికి కసరత్తు మొదలుపెట్టారు. ప్రస్తుతం ఆఫ్రికా ఖండంలోని చారిత్రక ఎత్తైన పర్వతం మౌంట్ కిలిమంజీరో ఎక్కడానికి దాతల సాయం కోరుతున్నారు. లక్షల్లో ఖర్చుకానుండడంతో భరత్ కు పేదరికం అడ్డు వస్తుంది. మనసున్న మహారాజులు దాతలు ముందుకు వచ్చి సాయం చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే స్నేహితులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు విరివిగా సహాయం చేసి భరత్ ను ఈ స్థాయి వరకు తీసుకొచ్చారు. వారి సాయానికి దాతల చేతులు కూడా తోడైతే రానున్న రోజుల్లో చరిత్ర సృష్టించడమే తరువాయి గా మిగలనుంది. సో సమాజంలోని మనసున్న మహారాజులు సాయం చేయాలని భరత్ కోరుతున్నారు.

## మౌంట్ ఎవరెస్ట్ ఎక్కడమే జీవిత లక్ష్యం



మౌంట్ ఎవరెస్టు శిఖరం ఎక్కడమే తన జీవిత లక్ష్యం అని భరత్ అంటున్నారు. ఆ శిఖరం ఎక్కడానికి ముందు నాలుగు పర్వత శిఖరాలు ఎక్కాలని ఆయా శిఖరాలు అవరోధించడానికి లక్షల్లో ఖర్చవుతుందని తెలిపారు. దాతలు సాయం చేయాలని కోరుతున్నారు. ఓ మారుమూల గ్రామానికి చెందిన తాను మౌంట్ ఎవరెస్టు ఎక్కితే చరిత్ర లో నిలిచిపోతానని తెలిపారు.

*- గడ్డం భరత్ , 95502 14196*



# నిరుపేద కుటుంబానికి సహాయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య ముందుకు సాగుతున్నఆారు. అందులో భాగంగానే మండల కేంద్రానికి చెందిన పెండం యాదమ్మ ఈ నెల 18 వ తేదీన అనారోగ్యంతో మృతి చెందగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య సోమవారం యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కూతురు కవిత, అల్లుళ్లు చిలుకమారి ఉప్పలయ్య, చిలుకమారి అంజయ్య . కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మగాని నాగన్న, బైరు భార్గవ్, (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, అనుముల అంజీరావు, జీడి నిరంజన్, జీడి నాగరాజు, కమ్మగాని కుమార్, గాదెపాక నాగన్న, కొంగరి శేఖర్ పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయం ఖాయం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- బోరాబండా డివిజన్‌లో ఇంటింటి ప్రచారం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు తపనగా కృషి చేస్తున్నారని. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. బోరాబండా డివిజన్ పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ సభ్యులు భారీగా పాల్గొన్నారు. ప్రతి వీధిలో ప్రజలను కలుస్తూ, అభ్యర్థి నవీన్ యాదవ్ అభివృద్ధి దృష్టి, ప్రజా సంక్షేమానికి ఆయన కట్టుబాటు గురించి వివరించారు.బోరాబండ ప్రాంతంలోని ముస్లిం సోదరులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆత్మీయంగా ఆహ్వానించి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ప్రజల గెలుపు అని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతోందని తెలిపారు . అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం ఇవే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని . ఈ అభివృద్ధి యాత్ర కొనసాగాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఖచ్చితంగా ఎగురుతుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆశయాలను నెరవేర్చే బాధ్యత నాపై ఉందని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతాను. రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తాను, అని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో బోరాబండా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# మహిళా సాధికారతకు ముందడుగు

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**పాలకుర్తి వాణి, జనగామ :** మహిళల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి పథకంలో ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్ లను జిల్లాలో స్వయం సహాయక సభ్యులు విజయవంతంగా నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జనగాం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను, కలెక్టరేట్ బయట పెట్టిన మిల్క్ పార్లర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. డిఆర్డిఓ వసంత, అడిషనల్ డిఆర్డిఓ, డిపిఏంలు తదితరులు పాల్గొన్నారు.




# డ్రా పద్ధతిలో మద్యం షాపుల కేటాయింపు

**పాలకుర్తి వాణి, జనగామ :** 2025- 27 సంవత్సరానికి జనగామ జిల్లాకు సంబంధించిన మొత్తం 50 మద్యం దుకాణాలకు సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆధ్వర్యంలో లక్కీ డ్రాతో షాపులో గెజిట్ నెంబర్లను కేటాయించారు. కార్యక్రమంలో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, జనగామ ఏఎస్పి శ్రీ పండరీ చేతన్ నితిన్ ఐపిఎస్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కె అనిత, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ ఆర్ ప్రవీణ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు బి ప్రభావతి, జి భాస్కరరావు, బి సంతోష్ రెడ్డి ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీసోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** జనగామ జిల్లా పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా తొలి సోమవారం కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం..



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** కొడకండ్ల మండలంలోని కడగుట్ట తండా,రేగుల గ్రామలలో ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్పర్సన్ నల్ల అండాలు శ్రీరాములు ప్రారంభించారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్, గ్రేడ్ ఎ రకం 2389, సాధారణ రకం2369 ఇస్తున్నామని అన్నారు. కొడకండ్ల మార్కెట్ పరిధిలోని, ప్రతిIKPసెంటర్లో రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమనర్సయ్య, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, మండల యూత్ అధ్యక్షులు దూది మేట్ల యాకేష్ యాదవ్ , AMC డైరెక్టర్లు వలభోజు రమేష్, దేశ గాని నాగరాజు, నా రెడ్డి వెంకట్ రెడ్డి, బత్తుల వెంకన్న,నామాల ఈదయ్య, బానోత్ యాకుబ్, తండా రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెరబోయిన శివకుమార్ , మసురం రవీందర్ ,సీనియర్ నాయకులు వీర్యానాయక్ ,వెంకట్రామ్, రాయపురం ఉప్పలయ్య, పనస శ్రీనివాస్, ఐలయ్య, యాకుబ్, రైతులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341